GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 48 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం : అక్టోబర్-20-2024 | పేజీలు : 3

మిత్రులారా...
ప్రింట్, ఎలక్ట్రానిక్ ప్రస్తుతం
డిజిటల్ మీడియా యుగం నడుస్తోంది
డిజిటల్ మీడియాని ఆదరించండి...
గౌరవించండి....
సముచిత స్థానం కల్పించండి
Regd. No. 100/20
T MEDIA
శనగపాటి మురళీకృష్ణ
ఇండిపెండెంట్ జర్నలిస్ట్
టి-మీడియా: 8919710365

## మురికిలో మగ్గుతున్న

# పేదల భవిష్యత్ లక్ష్యం

### సీఎం రేవంత్ రెడ్డి







**టి మీడియా,అక్టోబర్ 19,హైదరాబాద్ బ్యూరో :**
మురికికూపంలో మగ్గిపోతున్న నిరుపేదలకు మంచి భవిష్యత్తును అందించాలన్న లక్ష్యంతోనే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరోసారి స్పష్టం చేశారు. మూసీ పునరుజ్జీవం కోసం చేపట్టిన ప్రాజెక్టు, జీహెచ్ఎంసీ పరిధిలో చేపట్టిన హైడ్రా వ్యవస్థ రెండు వేర్వేరని విడమరిచి చెప్పారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర సంస్మరణ కమిటీ చార్మినార్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సీఎంగారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రాజీవ్ గాంధీ సద్భావన అవార్డునుమాజీ మంత్రి గీతారెడ్డి గారికి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా బహూకరించారు. ఈ సందర్భంగా సీఎంగారు మాట్లాడుతూ... దేశ సమగ్రతను కాపడటానికి చేపట్టిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్రను స్ఫూర్తిగా తీసుకుని మత సామరస్యాన్ని కాపాడుకుంటూ తెలంగాణ అభివృద్ధికి ముందుకు సాగుతాం. ట్రాఫిక్ నియంత్రణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, కలుషితాలను నిలుపుదల చేయడం, ప్రభుత్వ భూముల ఆక్రమణలను నిరోధించడం వంటి ఎన్నో ప్రజాసౌలభ్యాల కోసం హైడ్రా పనిచేస్తుంది.

చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారు, 111 జీవోను ఉల్లఘించిన వారు మాత్రమే హైడ్రాను చూసి భయపడుతున్నారు. మదపుటేనుగులను అణచడానికి అంకుశం తరహాలో హైడ్రా పనిచేస్తుంది. అనుమతులున్న ఆస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. సామాన్యులకు అండగా ఉంటాం. మూసీ పునరుజ్జీవం, హైడ్రాను అడ్డుకోవడం ద్వారా రాష్ట్ర ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు. మురికికూపంలో నలిగిపోతున్న నిరుపేదలకు ప్రత్యామ్నాయంగా ఇళ్లు కేటాయించి వారి పిల్లలకు మంచి చదువులు అందించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వారు వ్యాపారాలు చేసుకోవడానికి ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నాం. హైదరాబాద్ నగరంలోని బోజగుట్ట ప్రాంత వాసుల సమస్యలను పరిష్కరిస్తాం.

# తెలంగాణ రైల్వే స్టేషన్లకు కొత్త రూపులు

### 38 రైల్వే స్టేషన్‌లకు రూ.1830.4 కోట్లు

### శాటిలైట్ టెర్మినల్ గా అభివృద్ధి



**టీ మీడియా ,అక్టోబర్ 19, ఢిల్లీ :**
భవిష్యత్ అవసరాలను అధిగమించేందుకు రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, నిరంతర ప్రాతిపదికన అభివృద్ధి చేసే లక్ష్యంతో భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులను భారత రైల్వే చేపడుతోంది. " అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద రైల్వే ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందించేందుకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 38 రైల్వే స్టేషన్‌లను ఏకంగా రూ. 1830.4 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతోంది. ఇందులో భాగంగా శాటిలైట్ టెర్మినల్ గా అభివృద్ధి చెందుతున్న చెర్లపల్లి రైల్వే స్టేషన్‌తో సహా సికింద్రాబాద్, ఇతర రైల్వే స్టేషన్‌లు ఉన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ గత ఏడాది ఆగస్టు, ఈ ఏడాది ఫిబ్రవరిలో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి సంబంధించిన పనులు జోరందుకున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనుల్లో ప్రధానమైన అభివృద్ధి పనులతో పాటు, ప్రస్తుతం భాగ్యనగరంలోని ఇతర రైలు టెర్మినల్స్ లో కూడా రద్దీని తగ్గించడానికి చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధిని చేపట్టబడింది.

**ప్లాణిక చేయబడిన సౌకర్యాలు :**
ముఖద్వారాల అభివృద్ధి, ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారాలు. స్టేషనుకు దారి తీసే రోడ్లను వెడల్పు చేయడం ద్వారా రాకపోకలను సులభతరం చేయడం సరైన రీతిలో రూపొందించబడిన సైనేజీలు, పాదచారుల కోసం ప్రత్యేక మార్గాలు, సరైన పార్కింగ్ ప్రదేశం, మెరుగుపరచబడిన ల్కెటింగ్ మొ?నవి. స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ల్యాండ్ స్కేపింగ్రైలు వినియోగదారులకు ఆహ్లాదకర అనుభూతిని చేకూర్చేందుకు స్థానిక కళలు మరియు సంస్కృతికి ప్రాధాన్యతనివ్వడం"వన్‌స్టేషన్ వన్ ప్రాడక్ట్" పథకం కింద స్టాళ్లను ఏర్పాటు చేయడం. సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా స్టేషన్ భవనం, ప్రాంగణానికి రెండవ ప్రవేశాన్ని ఏర్పాటు చేయడంఎక్కువ ఎత్తున్న ప్లాట్ఫారంల నిర్మాణం, సరిపడే విధమైన షెల్టర్ల నిర్మాణం. మరింత నాణ్యత గల పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్, ఎల్ఈడి స్టేషన్ నేమ్ బోర్డులు, వెయిటింగ్ హాళ్లకు అభివృద్ధి పనులు, వినియోగదారుల కోసం సైనేజీలు మొ? వాని ఏర్పాటుస్టేషన్లను 'సిటీ కేంద్రాలు 'గా అభివృద్ధి చేయడం. నగరానికి రెండు వైపుల అనుసంధానంస్టేషన్ భవనాల అభివృద్ధి/పునరాభివృద్ధి. చక్కగా డిజైన్ చేయబడిన ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటుట్రాఫిక్ సాఫీగా సాగేందుకు చక్కగా రూపొందించబడిన ట్రాఫిక్ సర్క్యులేషన్ మరియు ఇంటర్-మోడల్ ఇంటిగ్రేషన్. మాస్టర్ ప్లాన్‌లకు అనుగుణంగా తగిన ప్రోత్సాహ అభివృద్ధిని అందించడం. స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి ల్యాండ్‌స్కేపింగ్, గ్రీనరీ, స్థానిక కళలు,సాంస్కృతిక చిహ్నాలు.

ఈ స్టేషన్‌లన్నింటి అభివృద్ధి ప్రస్తుతం వివిధ దశల్లో పురోగతిలో ఉంది. జంట నగరాల్లోని రెండు ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లు అంటే కాచిగూడ, లింగంపల్లి రైల్వే స్టేషన్‌ల కోసం టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ అధ్యయనం ఫైనల్ ప్రక్రియలో ఉంది.

**స్టేషన్ల జాబితా..**
1 సికింద్రాబాద్ 700.00 కోట్లు2 హైదరాబాద్ 309.00 కోట్లు3 ఆదిలాబాద్ 17.80 కోట్లు4 భద్రాచలం రోడ్ 24.40 కోట్లు5 హఫీజ్పేట 26.60 కోట్లు6 హైటెక్ సిటీ 26.60 కోట్లు7 హుప్పుగూడ 26.81 కోట్లు 8 జనగాం 24.50 కోట్లు9 కామారెడ్డి 39.90 కోట్లు10 కరీంనగర్ 26.60 కోట్లు11 కాజీపేట జంక్షన్ 24.45 కోట్లు12 ఖమ్మం 25.40 కోట్లు13 మధిర 25.40 కోట్లు14 మహబూబ్ నగర్ 39.87 కోట్లు15 మహబూబాబాద్ 39.72 కోట్లు16 మలక్ పేట 36.44 కోట్లు17 మల్కాజిగిరి 27.61 కోట్లు18 నిజామాబాద్ 53.30 కోట్లు19 రామగుండం 26.49 కోట్లు20 తాండూరు 24.40 కోట్లు21 యాదాద్రి 24.45 కోట్లు22 జహీరాబాద్ 24.35 కోట్లు23బాసర్ 11.33 కోట్లు24 బేగంపేట 22.57 కోట్లు25 గద్వాల్ 9.49 కోట్లు26 జడ్చర్ల 10.94 కోట్లు27 మంచిర్యాల్ 26.49 కోట్ల 28 మెదక్ 15.31 కోట్లు29 మేడ్చల్ 8.37 కోట్లు30 మిర్యాలగూడ 09.50 కోట్లు31 నల్గొండ 09.50 కోట్లు32 పెద్దపల్లి 26.49 కోట్లు
33 షాద్‌నగర్ 9.59 కోట్లు34 ఉమ్దానగర్ 12.37 కోట్లు35 వికారాబాద్ 24.35 కోట్లు36 వరంగల్ 25.41 కోట్లు37 యాకుత్పురా 8.53 కోట్లు38 శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగులాంబ 6.07 కోట్లుమొత్తం స్టేషన్లు: 38 స్టేషన్లు మొత్తం ఖర్చు: రూ. 1830.4 కోట్లు.

# రాజధాని నిర్మాణ పనులు

## -పున: ప్రారంభించిన సిఎం చంద్రబాబు



**టి మీడియా, అక్టోబర్ 19,అమరావతి** : అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు పున: ప్రారంభించారు. శనివారం ఉదయం తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం దగ్గర సీఆర్డీఏ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సీఆర్డీఏ భవన ప్రాంగణంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. రూ. 160 కోట్లతో గతంలో టిడిపి హయాంలో ఏడంతస్తుల్లో సీఆర్‌డీఏ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను ఆపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. చరిత్రను తిరగరాసేందుకు అంతా ఇక్కడ సమావేశమయ్యామన్నారు. రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దిన ఘనత తమదేనన్నారు. ముందుచూపుతో ఆనాడే సైబరాబాద్‌లో 8 వరుసల రోడ్లు వేశామని చెప్పారు. శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు ఎందుకని అందరూ ప్రశ్నించారనీ, అభివృద్ధికి అడ్డుపడే వారు ప్రతిచోటా ఉంటారనీ అన్నారు. అమరావతి రైతులను ఒప్పించి భూమి సేకరించామని చంద్రబాబు తెలిపారు. రాజధాని, సమాజ హితం కోసం వారంతా భూములు ఇచ్చారని అన్నారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరించామన్నారు. మహిళా రైతులు వైసిపి ప్రభుత్వంపై గట్టిగా పోరాడారు అని అభినందించారు. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి అని, ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని.. ప్రతిచోటా చెప్పాను%ౌ% అని గుర్తు చేశారు. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం అని చెప్పారు. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు వెల్లడించారు. అమరావతికి విట్, ఎస్ఆర్ఎం, అమృత్ వర్సిటీలు వస్తున్నాయని తెలిపారు. దేశంలోని టాప్ 10 విద్యాసంస్థల బ్రాంచ్‌లు ఇక్కడికి రావాలని కోరారు. బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరారని చంద్రబాబు వెల్లడించారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతి మీదుగా బుల్లెట్ రైలు కావాలని చెప్పారు. అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు అంగీకరించిందని తెలిపారు. అమరావతిలో నిర్మాణ పనులు జెట్ స్పీడ్‌తో జరగాలి అని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# 4 నెలల సమయం ఇవ్వండి..

### జూడాలతో బెంగాల్ సీఎం



**టీ మీడియా, అక్టోబర్ 19,కోల్‌కతా :**
పశ్చిమ బెంగాల్‌లోని ఆర్‌జీ కర్ ప్రభుత్వ ఆస్పత్రి ఘటనలో న్యాయం చేకూర్చాలని, తమ డిమాండ్లు నెరవేర్చాలని జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష కొనసాగుతోంది. కాగా ఈ విషయంపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ జూనియర్ వైద్యులు దీక్షను వీడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే.. వైద్యారోగ్య సేవలపై దాని ప్రభావం పడకూడదని ఆమె వ్యాఖ్యానించారు. వైద్యులు తమ ముందుకు తెచ్చిన డిమాండ్లను ఇప్పటికే నెరవేర్చామని, మిగతా వాటి కోసం 3-4 నెలల సమయం ఇవ్వాలని మమత వైద్యులను కోరారు. ఈ విషయంపై చర్చలకు రావాలని మరోసారి జూనియర్ వైద్యులకు పిలుపునిచ్చారు.

## ఇండియా కూటమిలో..

# సీట్ల సర్దుబాటు కొలిక్కి

### సోరెన్ కీలక ప్రకటన



**టీ మీడియా ,అక్టోబర్ 19,జార్కండ్:**
అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. జార?ండ్ అసెంబ్లీలోని మొత్తం 81 స్థానాల్లో 70 స్థానాల్లో అధికార జార?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం), కాంగ్రెస్ పార్టీ పోటీ చేయనున్నాయి. ఆ మేరకు జేఎంఎం చీఫ్, జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ శనివారం కీలక ప్రకటన చేశారు. అయితే వీటిలో జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు ఎన్నేసి స్థానాల్లో పోటీ చేస్తాయో వెల్లడించలేదు. కూటమి పక్షాల నేతల సమక్షంలో దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన చేస్తామని హేమంత్ సోరెన్ మీడియాకు తెలిపారు. జార?ండ్‌లో బీజేపీతో తలపడనున్న ఇండియా కూటమిలో రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్జేడీ), వామపక్షాలు కూడా భాగస్వామ్యంగా ఉంటాయి. ఈ పార్టీలకు మిగిలిన 11 సీట్లు కేటాయించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ పార్టీలతో పొత్తుకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నట్లు హేమంత్ సోరెన్ తెలిపారు. జార?ండ్ అసెంబ్లీకి రెండు దఫాల్లో నవంబరు 13, 20 పోలింగ్ నిర్వహించనుండగా.. నవంబరు 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం 43 స్థానాలు, కాంగ్రెస్ 31 స్థానాల్లో పోటీ చేసింది. ఇతర పార్టీలను కూడా కూటమిలో చేర్చుకుని సీర్దుబాటు చేయాల్సి ఉండటంతో ఈ సారి కాంగ్రెస్ పార్టీకి 27 నుంచి 28 స్థానాలు కేటాయించే అవకాశమున్నట్లు సమాచారం. గత ఎన్నికల కంటే ఎక్కువ స్థానాల్లో జేఎంఎం పోటీ చేసే అవకాశముందని తెలుస్తోంది. జేఎంఎం %-% కాంగ్రెస్ కూటమిలో చేరేందుకు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎంఎల్), మార్క్సిస్ట్ కోర్డినేషన్ కమిటీ(ఎంఎంసీ) కూడా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ ఏడు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసింది. బలమైన కూటమి కోసం ఒకట్రెండు సీట్లను ఆర్జేడీ వదులుకునే అవకాశముంది. కాగా ఎన్డీయే కూటమిలో సీట్ల సర్దుబాటు ఇప్పటికే కొలిక్కి వచ్చింది. బీజేపీ 68 స్థానాలు, ఆల్ జార?ండ్ స్టూడెంట్ యూనియన్ (ఏజేఎస్‌యూ) 10 స్థానాలు, జనతా దళ్ (యునైటెడ్) 2 స్థానాలు, లోక్ జనశక్తి పార్టీ (ఎల్జేపీ) 1 స్థానంలో పోటీ చేయనున్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం 30 స్థానాలు, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 1 స్థానంలో గెలిచాయి. ఆ మూడు పార్టీలు కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. బీజేపీ 25 స్థానాలకు పరిమితమయ్యింది. 2014లో ఇక్కడ బీజేపీ బలం 37గా ఉంది.

# బండి సంజయ్‌ని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**టి మీడియా, అక్టోబర్ 19, హైదరాబాద్:**
కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ని హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రూప్-1 అభ్యర్థులకు మద్దతుగా ఛలో సచివాలయం కార్యక్రమానికి ఆయన పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు అయనను అదుపులోకి తీసుకున్నారు. నిన్న గ్రూప్-1 అభ్యర్థుల మీద పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. వారిని పరామర్శించేందుకు బండి సంజయ్ అశోక్ నగర్ వెళ్లారు. వారిని పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సచివాలయానికి ర్యాలీగా బయలుదేరారు. పోలీసులు ర్యాలీని అడ్డుకోవడంతో వారితో బండి సంజయ్ వాగ్వాదానికి దిగారు. తాము సచివాలయానికి వెళ్లి తీరుతామని స్పష్టం చేశారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

# ఏపీలో దారుణం..

### -బాలికను మాట్లాడుదామని పిలిచి



**టి మీడియా, అక్టోబర్ 19,బద్వేల్ :** ప్రేమ పేరుతో మరో మృగాడు రెచ్చిపోయాడు. ప్రేమిస్తావా.. చంపేయమంటావా అంటూ యువతికి అల్టిమేటం జారీ చేశాడు. ఆ విద్యార్థి నుంచి ఎలాంటి రిప్లై రాకపోవడంతో ఏకంగా చున్నికి నిప్పంటించి యువతిపై వేసినట్లు తెలుస్తోంది. ఈ దారుణం కడప జిల్లా బద్వేల్‌లో చోటు చేసుకుంది. నన్ను ప్రేమించు, లేదంటే చనిపోతా అని విద్యార్థిని బెదిరించారు విగ్నేష్ అనే 20 ఏళ్ల యువకుడు.. ఈ క్రమంలో ఆ బాలికను సెంచరీ ప్లై ఉడ్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి పిలిపించాడు. అతను చెప్పిన దానికి యువతి అంగీకరించకపోవడంతో ఆమెకు నిప్పంటించినట్లు తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నం వేళ.. హైవే 67పై కొనఊపిరితో యువతి కొట్టుమిట్టాడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. హుటాహుటిన స్పాట్‌కు చేరుకున్న పోలీసులు చికిత్స కోసం ఆమెను 108 వాహనంలో బాలికను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బద్వేల్ రామాంజనేయ నగర్‌కు చెందిన యువతి ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. అయితే.. ఈ ఘటనకు ప్రేమ వ్యవహారమే కారణంగా పేర్కొంటున్నారు. ముందు యువతిని మాట్లాడాలని పిలిచి.. ఆ తర్వాత చున్నీకి నిప్పంటించినట్లు సమాచారం.. తనను ప్రేమించకపోతే.. చంపుతానంటూ బెదిరించినట్లు పేర్కొంటున్నారు. ప్రస్తుతం బాధితురాలికి బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తును ప్రారంభించారు.


# పెండింగ్ కేసుల పరిష్కారానికి అధికారులు చేయాలి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**టీ మీడియా, అక్టోబరు 18, వనపర్తి బ్యూరో :**
నేరం చేసిన వారికి న్యాయస్థానంలో కఠినంగా శిక్ష పడినప్పుడే నేరాలు తగ్గుముఖం.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందిని సన్మానించి, ప్రశంసా పత్రాలు, రివార్డులు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం.నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీసు అధికారులంతా సమర్థవంతంగా పని చేయాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులందరూ న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం జిల్లాలోని ఆయా పోలీస్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను క్షుప్తంగా పరిశీలన చేశారు. శాస్త్రసాంకేతిక ఆధారాలతో పకడ్బందీగా నేరాల్లో దర్యాప్తు చేసినప్పుడు అలాంటి దర్యాప్తును న్యాయస్థానాలు నమ్ముతాయని, నిందితులు చట్టం నుండి తప్పించుకోకుండా కఠిన శిక్షలు పడతాయని తెలిపారు, అలాంటప్పుడు నేరస్తుల్లో భయం పుడుతుందని,నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయం నేరస్తులకు ఏర్పడుతుందని తెలిపారు.జిల్లాలో అన్ని పోలీస్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి,గుట్కా,మట్కా లాంటి నిషేధిత వస్తువుల రవాణాకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. దొంగతనం కేసులలో నేరస్తులను పట్టుకొని చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారినపడకుండా ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అదేవిధంగా శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో కూడా ప్రజలలో పోలీసుశాఖపై మరింత నమ్మకం పెరిగేలా బాధ్యతగా విధులను నిర్వర్తించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. వర్టికల్స్ విధానంతో పోలీసులకు ఆయా విభాగాల్లో అప్పగించిన బాధ్యతను కచ్చితంగా అమలు చేయడానికి కృషి చేయాలని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలలో పర్యటించి ప్రజలకు సీసీ కెమెరాల గురించి అవగాహన, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.జిల్లాల, నేరాలు తగ్గుముఖం పట్టడానికి పరోక్షంగా సహకరించిన,పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిభను గుర్తించిన ఎస్పీ ప్రతిభ కనబరిచిన విజేతలకు, ప్రతి ఒక్కరికి పేరు పేరునా,వారు చేసిన సేవలను కొనియాడుతూ, అభినందిస్తూ ప్రశంసా పత్రాలు, రివార్డులను, అందజేశారు. ప్రశంసా పత్రం,రివార్డులు అందుకున్న పోలీసు అధికారులు సిబ్బంది సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు ,డిసిఆర్బి డిఎస్పి, కృష్ణ కిషోర్, సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, వనపర్తి సిఐ, నాగభూషణ్ రావు, ఆత్మకూర్ సిఐ శివకుమార్, జిల్లాలోని ఎస్సైలు పోలీసు సిబ్బంది ఉన్నారు.



# సికంద్రాబాద్ బంద్..

**టి మీడియా, అక్టోబర్ 19,హైదరాబాద్:**
సికింద్రాబాద్‌లోని కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ఓ వర్గానికి చెందిన దుండగుడు సలీం ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనను నిరసిస్తూ శనివారం సికంద్రాబాద్ బంద్‌కు హిందూ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ క్రమంలోనే భారీ ర్యాలీ నిర్వహించాయి. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయం నుంచి వేలాదిగా హిందువులు కాషాయ జెండాలు పట్టుకుని ర్యాలీ తీశారు. మహంకాళి టెంపుల్ నుంచి జనరల్ బజార్, బాటా, మోండా మార్కెట్ మీదుగా ముత్యాలమ్మ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. చిన్న పిల్లల నుంచి మహిళలు, పెద్దవాళ్లు సైతం ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ మధ్యకాలంలో నగరంలోని హిందూ ఆలయాలపై ఓ వర్గం వారి నుంచి దాడులు పెరుగుతున్న క్రమంలో వాటిని ఖండిస్తూ అందుకు నిరసనగా ఈ ర్యాలీ తీసినట్లు హిందూ సంఘాలు తెలిపాయి. ఇక మీద ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని హెచ్చరించాయి.

## సీజనల్ డిసీజెస్ పట్ల అవగాహన

**టీ మీడియా ,అక్టోబర్ 19, పెద్ద దోర్నాల:**



పెద్దదోర్నాల మండలం లోని చింతల పి. హెచ్ సి.పరిధి లోని సుందరయ్య కాలనీలో ఈరోజు.సీజనల్ డిసీజెస్ పట్లఅవగాహన కార్యక్రమం నిర్వహించడంజరిగినది. వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు కాచి చల్లార్చి. వడపోసిన నీటిని మాత్రమే త్రాగాలిఅని ప్రజలకు వివరించారు. వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోద కాలు, మెదడువాపు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పినారు. సీజనల్ డిసీజెస్ సంబంధించినకరపత్రాలు ను ప్రజలకు పంపిణీ చేశారు. పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్ ఓ .మంత్రు నాయక్, సబ్ యూ నిట్ ఆఫీసర్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, సూపర్వైజర్ సత్యనారాయణ రెడ్డి, ఏ.ఎన్.ఎం. నాగ లక్ష్మి, ఆశా వర్కర్స్. పి.రానెమ్మ, వై.రాణి, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ ఆక్రమించిన వారిపై కేసులు నమోదు..

**టి మీడియా, అక్టోబర్ 19,సుల్తాన్ బజార్ (హైదరాబాద్) :**



దర్గాగా ఫుట్ పాత్ ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్న నాలుగు షాపు యజమానులపై సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీసులు కేసునమోదు చేశారు. జాంబాగ్ ఫ్రూట్ మార్కెట్ పరిధిలో సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఫుట్ పాత్ కబ్జా చేసి వ్యాపారాలకు ఉపయోగిస్తున్న నాలుగు షాపుల యజమానులపై సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ లలో ఒక కేసు నమోదు కోసం ఫిర్యాదు చేసినటు సుల్తాన్బజార్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎన్ రాంబాబు తెలిపారు. రాజేంద్రనగర్ హసన్ నగర్ కు చెందిన అజారుద్దీన్ ఫ్రూట్ మార్కెట్ ఎదురుగా గల ఫుట్ పాత్ ను ఆక్రమించి ఫ్రూట్ కంపెనీ పేరిట, రాజేంద్రనగర్చెం కు చెందిన సయ్యద్ అశ్రఫ్ అల్ నూర్ ఫ్రూట్ ట్రేడర్స్ పేరిట వ్యాపారాలు నిర్వహిస్తున్న సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దర్గాగా ఫుట్ పాత్ ను కబ్జా చేసి నఫీజ్ ఫ్రూట్స్ పేరిట వ్యాపారం నిర్వహిస్తున్న ఆసిఫ్ నగర్ కు చెందిన మహ్మద్ అన్వర్, మాషా అల్లా ఫ్రూట్స్ పేరిట వ్యాపారం చేస్తున్న మాసబ్ ట్యాంక్ జిర్రా ప్రాంతానికి చెందిన మహ్మద్ జాఫర్లపై అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇకపై ఫుట్ పాత్ ను సొంత వ్యా పారాల కోసం ఆక్రమించి వినియోగించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్ స్పెక్టర్ ఎన్ రాంబాబు హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్, పోలీసులు పాల్గొన్నారు.

# పోలీసుల స్థలం కబ్జా

**టి మీడియా, అక్టోబర్ 19,హైదరాబాద్:**



ఎంతోమంది సామాన్య ప్రజలు తమ స్థలాలను కబ్జా చేశారని.. తమకు న్యాయం చేయండంటూ పోలీసులను ఆశ్రయిస్తుంటారు. ఇలాంటి ఘటనలు కోకొల్లలు. కానీ, ఇక్కడ పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన స్థలాన్నే కబ్జా చేశారు. ఈఘటన చార్మినార్ పిఎస్ పరిదిలో చోటుచేసుకుంది. చార్మినార్ పోలీస్టేషన్ నిర్మాణం కోసం కేటాయించిన 700 గజాల స్థలం కబ్జాకు గురైంది. అంతేకాదు.. కబ్జా చేసి దర్గాగా నిర్మాణం కూడా చేపట్టారు. పనులు ఆపాలని చెప్పినా వినకుండా పోలీసుల హెచ్చరికలు లైట్ తీసుకున్నారు కబ్జాదారులు. దీంతో స్థలం కబ్జా చేసిన వారిపై చార్మినార్ పోలీసులు కేసు నమోదు చేశారు.



## అధ్వాన పంచాయితీ రోడ్లు

- గతుకులమయం

**టీ మీడియా ,అక్టోబర్ 19 ,పెద్దదోర్నాల:**
పెద్ద దోర్నాల పంచాయతీలోని అనేక రోడ్లు.అధ్వాన దారులు గత వారం, పది రోజులుగా కురుస్తున్న వర్షాలతో దోర్నాలలోని రోడ్లు గతుకులమ యంగా మారాయి. ఏ రోడ్డును చూసినా కంకర తేలి, గుంతలు పడి బురదమయం గా నడిచేందుకు వీలులేకుండా ఉన్నాయి. దీంతో పాదచారులు, స్కూల్ కి వెళ్లే విద్యార్థిని .విద్యార్థులు. వాహనచోదకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని. ప్రజల కోరుతున్నారు.ఏ రోడ్డును చూసినా కంకర తేలి, గుంతలు పడి బురదమయం గా నడిచేందుకు వీలులేకుండా ఉన్నాయి. దీంతో పాదచారులు, వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.

## మంత్రి తుమ్మల మాటపై నిరసన

**టీ మీడియా ,అక్టోబర్ 18, కొత్తకోట:**



వనపర్తి జిల్లాకొత్తకోట మండలం తెలంగాణ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పూర్తిగా చేయలేదని, రైతులను పూర్తిగా ముంచారని అబద్ధపు హామీలతో గెలిచారని రైతులకు రైతు భరోసా ఇస్తామని వాగ్దానం చేసి ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వలేమని ప్రకటించినందుకు ఈరోజు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వలేమని ప్రకటించినందుకు నిరసన కొత్తకోట పట్టణంలోని చౌరస్తాలో రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్,పార్టీ నాయకులు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్, మాజీ సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, వార్డ్ కౌన్సిలర్ చింతలపల్లి సంధ్యా రవీందర్, గాడిల ప్రశాంత్ ,చాపల భాస్కర్ కటిక శీను ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

- ఎంపీడీవో మహబూబ్ దౌల..

**టీ మీడియా, అక్టోబర్ 19, మహానంది:**



మహానంది మండలం గ్రామాల్లోని సచివాలయాల్లో ఆధార్ సేవలను విద్యార్థులు, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మహబూబ్ దౌల శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల గాజులపల్లె-2. 22,23, తిమ్మాపురం 24, బుక్కాపురం 25, తేదీలలో, సచివాలయాల్లో ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంప్ నిర్వహిస్తారన్నారు. చిన్న పిల్లల నమోదు, పేరు, అడ్రస్ మార్పులు, చేర్పులు వంటి వాటిని ప్రత్యేక మొబైల్ లింకు చేసుకోవచ్చన్నారు. నాలుగు రోజులపాటు గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పేదలకు న్యాయం జరిగేలా కృషి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్

**టి మీడియా, అక్టోబర్ 19,మల్హర్ రావు:**



కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరిగేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేయబోయే ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, పెన్షన్లు, తదితర సంక్షేమ పథకాల్లో పేదలకు, పేద దళితులకు, ప్రజలకు న్యాయం జరిగేలా మనం కృషి చేయాలని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశం అనంతరం భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ను మర్యాద పూర్వకంగా కలిసి వారిని దళిత కాంగ్రెస్ పార్టీ 11 మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుంది

- సీపీఎం శ్రీనివాస్

**టీ మీడియా అక్టోబర్ 19 రామగుండం క్రైమ్:**



పదోన్నతి ద్వారా ఉద్యోగులకు మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఏఎస్ఐగా పదోన్నతి పొందిన ఆరుగురు అధికారులకు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపీఎస్ (ఐజి) శనివారం కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏఆర్ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాసులు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె పండుగ వారోత్సవాలు



**టీ మీడియా ,అక్టోబర్ 19, పెద్దదోర్నాల:**
పెద్ద దోర్నాల మండలంలోని నల్లగుంట్ల గ్రామపంచాయతీలో పల్లె పండుగ వారోత్సవాలు భాగంగా సీతారామ బజార్ లో సిమెంట్ రోడ్డు కు భూమి పూజ చేసి టెంకాయ కొట్టి ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరో మల్లికార్జునెడ్డి. టి.ఎన్. యు. టి సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి. సోముపల్లి శేఖర్. మాజీ రామకృష్ణయ్య. నాయకులు మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వర్షం కురుస్తున్న లెక్క చేయక అభివృద్ధి పనులకు స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ప్రభుత్వ. అధికారులు శ్రీకారం చుట్టారు. స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి టెంకాయ కొట్టి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. తెలుగుదేశంమండల కన్వీనర్ . ఏరువా. మల్లికార్జునెడ్డి. బట్టు సుధాకర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.4500 కోట్లతో గ్రామాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం బాటలు వేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 30వేల పనులకు సుమారు 4500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలు దేశానికి ఆదర్శమని కొనియాడారు. ఒకేరోజు 13,342 పంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డ్ నెలకొల్పడం ఒక్క పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానానికి నిదర్శనమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే కాకుండా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య రాజ్యాన్ని పల్లెల్లో చూస్తామని అన్నారు. జగన్ పాలనలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని ఎద్దేవా చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారని తెలిపారు.గ్రామంలో రోడ్లు, త్రాగునీరు, పారిశుద్ధ్యం వీధిలైట్లు ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని వారు వెల్లడించారు. , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధికి బీజం పడిందన్నారు. వైసిపి ప్రభుత్వ హయంలో గ్రామాల్లో ఎక్కడా నయా పైసా అభివృద్ధి జరగలేదని మండిపడ్డారు. ఇక గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రెటరీ రంగయ్య. సచివాలయం సిబ్బంది. టిడిపి ఎస్సీ సెల్ నాయకులు చంటి, మైనార్టీ నాయకులు ఎస్కే . మంజూరు. పాల అంకయ్య. ఆదినారాయణ. చెన్నయ్య. మీ ఇంటికి వెంకటేశ్వర్లు. ఎస్ కే. వలి. తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన పురస్కారం అందుకున్న ఎమ్మెల్యే

- సామాజిక సేవలతో గౌరవ డాక్టరేట్

**టీ మీడియా, అక్టోబర్ 19 ,ఆత్మకూర్:**



మక్తల్ లో గత 30 సంవత్సరాలుగా రాజకీయంగా ప్రజలకు సేవలు అందిస్తూనే అనేక సామాజిక, సహాయక కార్యక్రమాలు చేపడుతూ ప్రమాదాలలో గాయపడిన వారిని తన చేతులతో తన వాహనంలో ఎక్కించుకొని మరి ఆసుపత్రులకు తీసుకువెళ్లి సొంత ఖర్చులతో వైద్యం చేయించడం ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న మన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కీ గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది.గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వర్చ్యువల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పాండిచ్చేరి వారిచే గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని శనివారం తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరిలోనీ కంబన్ కళారై ఆరాగం వేదికగా జరిగిన కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సేవా రంగానికి సంబంధించిన డాక్టరేట్ను అందుకున్నారు.పాండిచ్చేరిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వాకిటి శ్రీహరి తెలుగులో ప్రసంగించడం పట్ల ఎమ్మెల్యే తో ఫోటోలు దిగేందుకు అక్కడి ప్రముఖులు పోటీపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన జీవిత కాలంలో చివరి అంకం వరకు ప్రజా శ్రేయస్సు కోసమే పాటుపడతానని ప్రకటించారు. తన సేవా కార్యక్రమాలను గుర్తించి తనకు డాక్టరేట్ ను అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ అందుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## సరస్వతీదేవి విగ్రహా ప్రతిష్ఠకు భూమి పూజ

**టీ మీడియా, అక్టోబర్ 19, వనపర్తి బ్యూరో :**




పెబ్బేరు మండలం యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖాధికారి డా.ఎం.గోవిందరాజు శనివారం భూమి పూజ చేశారు.ప్రతి మూడవ శనివారం పాఠశాలల్లో జరిగే పేరెంట్స్ మీటింగ్స్ ను పరిశీలించడానికి పర్యటిస్తున్న ఆయన యాపర్లకు చేరుకొని అక్కడి హై స్కూల్ లో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి.ఈ. ఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించడంలో తమ శాయశక్తులా కృషి చేస్తున్నామని ,పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తున్నామని వివరించారు.ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచాడానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు. యాపర్ల హై స్కూల్ ను దత్తత తీసుకుని అభివృద్ధి పనులు చేపడుతున్న దాతలు నరేందర్ రెడ్డి ఆయన కుమారుడు శ్రీహరి రెడ్డిని అభినందించారు. గ్రామీణ స్థాయి పాఠశాలలను తీర్చి దిద్దడంలో అక్కడి ప్రజల సహకారం ఉండాలని డి ఈ ఓ గోవిందరాజు పిలుపునిచ్చారు.తల్లిదండ్రులు రెగ్యులర్ గా విద్యార్థుల పాఠశాలకు పంపించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. ఈనాటి కార్యక్రమంలో హెడ్ మాస్టర్ పలుస శంకర్ గౌడ్, కాంప్లెక్ హెచ్ ఎం నరసింహా రావు,ఉపాధ్యాయులు వెంకటేశ్,మెయినోద్దిన్,ఈశ్వర్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి, వెంకటేష్ శర్మ,స్వరాజ్యం బాబు రెడ్డి, చైర్మన్ జయమ్మ ఉపాధ్యాయులు బాలమ్మ, ఇందిర,రమేష్, ఆంజనేయులు, కవిత, శివాని గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన అభ్యర్థులకు ఘనంగా సన్మానం

**టి మీడియా, అక్టోబర్ 19, ముత్తారం :**
గత నెల 30 నుంచి ఈ నెల 18 వరకు ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో ఎన్ఎసి సెంటర్లో శిక్షణ ఇచ్చిన శిక్షకులను శిక్షణ పొందిన అభ్యర్థులు ఘనంగా సన్మానించారు. శిక్షణ ఇచ్చిన వి.శ్రీనివాస్, ఎన్.రాములును, జిల్లా ఉపా ధ్యక్షులు తిరుణ హరి రాజు, మండల అధ్యక్షుడు కొలాని కుమార్, మండల ఉపాధ్యక్షుడు నరేడ్ల సంపత్, మండల కన్వీ నర్ సభ్యులు సముద్రాల సాయి కుమార్, నూనె శ్రీనివాస్, శిక్షణ పొందిన 80 మంది అభ్యర్థులు శాలువా కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ పొందిన మ్యారగొండ సమ్మయ్య, సోమారపు మల్లయ్య, శీలం ప్రభాకర్, పొలవేన సతీష్, నరెడ్ల రమేష్, ఈరవేన మౌనిక, గట్టు రజిత, దేవనూరి రాజేశ్వరీ, జక్కుల రమ, రత్న కవిత తదితరులున్నారు.



## ముఖ్యమంత్రి రైతులకు క్షమాపణ చెప్పాలి

- కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**టీ మీడియా, అక్టోబరు 19, వనపర్తి బ్యూరో :**
రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని బి.ఆర్.ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వ్యాఖ్యలను నిరసిస్తూ శినివారం అంబేద్కర్ చౌరస్తాలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ సందర్భంగా రాహుల్ గాంధీ సాక్షిగా రైతులకు డిసెంబర్9 నాటికి 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణ మాఫీ కోసం 30వేల కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చి క్యాబినేట్లో 27వేల కోట్లు మంజూరు అని కేవలం 17వేల కోట్లు ఇచ్చి రైతులను దగా చేయడం గాక డిసెంబర్ 9 తర్వాత రైతు భరోసా క్రింద యాసంగిలో ఒక్క ఏకరాన్నికి 7500 వానకాలానికి 7500 చొప్పున సీజన్ కు 9000వేల కోట్లు ఇస్తామని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల.నాగేశ్వర్ రావు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం రైతులను నట్టేట ముంచడమే అని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,నాగన్న యాదవ్, ఉంగ్లమ్. తిరుమల్, జాత్రునాయక్ ,దేవర్ల.నరసింహ, జో హే బ్ హుస్సేన్,ప్యాటా.తిరుపతయ్య,చిలుక.సత్యం, మహేశ్వర్ రెడ్డి,సయ్యద్.జమేళ్,శాంతన్న సాగర్, చీర్ల.శ్రీనివాసులు, జానంపేట.శ్రీను, సూర్యవంశపు. గిరి, వామంత్ ముదిరాజ్, చిట్యాల. రాము,వహీద్, బాలకృష్ణ,వజ్రాల. రమేష్,కవితా నాయక్, బెంగాలీ.రఘు, ఖాదర్పా, అయ్యూబ్, తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**టి మీడియా, అక్టోబర్ 19,కామారెడ్డి:**

పాఠశాల స్థాయి నుండే రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన కల్పించికోవాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ కు అవగాహన, క్విజ్ పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవడంతో పాటు, తోటీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కుటుంబీకులకు, ఇరుగుపొరుగు వారికి తెలియపరుస్తూ అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలోని వివిధ 61 పాఠశాలల్లో 122 మంది అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ రూల్స్ తెలియడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించవచ్చు అన్నారు. జిల్లా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలో 520 గ్రామాలుండగా గత సంవత్సరం సుమారు 500 లకు పైగా ప్రమాదాలు జరిగాయని, ప్రతీ రోజూ ప్రతీ ఒక గ్రామంలో ప్రమాదం జరిగినట్లు అవగతం అవుతున్నదని అన్నారు. జిల్లాలో రెండు జాతీయ రహదారులున్నాయని, ప్రతీ వాహన చొదకుడు అప్రమత్తంగా వాహనాలను నడిపించాలన్నారు. ప్రమాదాలు చేసినవారికి కొత్త చట్టం ప్రకారం 10 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతా కార్యక్రమాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో 61 పాఠశాలల్లోని 122 మంది విద్యార్థులను అంబాసిడర్స్ గా నియమించడం జరిగిందని, ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, డిఎస్పీ నాగేశ్వర్ రావు, పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పోలీసుశాఖ గౌరవం పెంచేలా ఉండాలి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, అక్టోబరు 19, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెంచే విధంగా పోలీసుల వాహనాల నిర్వహణ ఉండేలా డ్రైవర్లు మరింత క్రమశిక్షణతో విధి నిర్వహణ చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎం.టి. విభాగం. శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసు వాహనాల తనిఖీ మరియు వాహనాల డ్రైవర్లకు శిక్షణ, అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్లలంతా లైసెన్స్ కలిగి ఉండాలని, పోలీస్ శాఖ గౌరవం మీ చేతుల్లో ఉందనే విషయం గుర్తుంచుకుని, క్రమశిక్షణతో విధి నిర్వహణ చేస్తూ వాహనాల నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు.

అతి వేగంతో వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ వాహనాన్ని తమ స్వంత వాహనం లాగా చూసుకుంటూ శుభ్రంగా పోలీస్ శాఖ క్రమశిక్షణ ప్రతిబింబించేలా చూడాలన్నారు. ఘటనా స్థలానికి వెళ్లే సమయంలో, ఎస్కార్ట్, నేర పరిశోధన ప్రాంతాలకు వెళ్లే సమయంలోనూ వాహన సామర్థ్యానికి అనుగుణంగా వాహనాలను నడపాలని, నిర్దేశించిన వేగం మించకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. సమయానికి అనుగుణంగా ఆయిల్ మార్పు చేసుకుంటూ టైర్లలో గాలి సక్రమంగా ఉండేలా చూడాలని, స్పీడ్ బ్రేకర్ల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించి వాహనాల జీవితకాలాన్ని పెంచేలా చూసుకోవాలని సూచించారు పోలీస్ స్టేషన్ల వారీగా వాహనాలను ఎం.టి. ఆర్.ఐ. పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు.



వాహనాల నిర్వహణ సక్రమంగా ఉండే వారిని గుర్తించి వారికి రివార్డులు ఇచ్చి ప్రోత్సహించడంతో పాటు, నిర్వహణ సరిగా లేని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.వాహనాల పార్కింగ్ సమయంలోనూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా చేసుకోవాలన్నారు.వాహనాల నిర్వహణ సరిగా చూసుకున్న పోలీసు వాహన చోదకులకు ఎస్పీ ప్రశంసా పత్రాలు, రివార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజవాత్, ఏ.ఆర్.అదనపు డిఎస్పీ, వీరారెడ్డి , వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు ,డిసిఆర్బి డిఎస్పి, కృష్ణ కిషోర్, వనపర్తి సిఐ, నాగభూషణ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు ఎం.టి. విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ నాయుడు జన్మదిన వేడుకలు

**టీ మీడియా, అక్టోబరు 19, వనపర్తి బ్యూరో :**

బీసీ పొలిటికల్ జేఏసీ మహేందర్ నాయుడు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుమార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి , వడ్డే కృష్ణ, మాదేవన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ విజయ్, శ్రీధర్ రెడ్డి, తోకల రవి, వడ్డే బాలస్వామి, రవీందర్ రెడ్డి, మనీ వర్ధన్ రెడ్డి, రాములు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పల్లెల్లో పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

**టీ మీడియా,అక్టోబర్ 19, పెద్దపల్లి బ్యూరో :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు రేషన్ బియ్యం పథకాన్ని ప్రారంభించి రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నెల పంపిణీ చేస్తున్న పల్లెల్లో మాత్రం రేషన్ బియ్యం యదేచ్చగా పక్కదారి పడుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రతినెల బియ్యం కోట వచ్చిందంటే బియ్యం కావాలా పైసలు కావాలా అంటూ పల్లెల్లో యదేచ్చగా ఇటువంటి దందా నడుస్తున్న సంబంధిత అధికారులు మాత్రం ఏమి పట్టనట్లు ఉంటున్నారు అంటే వారికి ఎంతవరకు ముడుపులు ముడుతున్నాయో దీన్నిబట్టి స్పష్టంగా అర్థమవుతుందని ఆయా గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. మారుమూల గ్రామ ప్రాంతాల్లో నైతే రాత్రి వేళల్లో యూరియా సంచులలో చిన్నచిన్న మూటలు కట్టి ఊరు పొలిమేర వద్దకు తీసుకువచ్చి పెద్ద వ్యాన్లో తరలిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇంత మొత్తంలో దందా జరుగుతున్న ఏ ఒక్కనాడు కూడా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు అంటే వారి ప్రమేయం ఎంతో ఉంది ఆనడంలో అతిశయోక్తి లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పల్లెల్లో బియ్యాన్ని పక్కదారి పట్టకుండా చూసి ప్రభుత్వ పథకానికి పంగనామాలు పెట్టకుండా చూడాలని పలువురు కోరుకుంటున్నారు.



## నల్లమల ఘాట్ రోడ్డులో ట్రాఫిక్కు అంతరాయం

**టీ మీడియా, అక్టోబర్ 19, మహానంది:**

నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల ఘాట్ రోడ్డులో బొగద దిమ్మెల మలుపు వద్ద, అంచుల రక్షణ గోడలను ఢీకొని జూన్ 26వ తేదీన బోర్ లారీ లోయలో బోల్తా పడిన విషయం తెలిసిందే.ఈ ప్రమాదంలో బీహార్ కు చెందిన నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి, ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. శనివారం బోర్ లారీని లోయల నుంచి బయటికి తీశారు. ఈ క్రమంలో గిద్దలూరు, నంద్యాల నుంచి రాకపోకలు సాగించే వాహనదారులకు అంతరాయం కలిగిందని ప్రయాణికులు తెలిపారు.



## వరి పొలాలు పరిశీలన

- రైతులకు సూచనలు, సలహాలు..
- వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.

**టీ మీడియా, అక్టోబర్ 19, మహానంది:**

అల్పపీడనం ప్రభావంతో కురిసిన వర్షాలకు మహానంది మండలంలోని గ్రామాల్లో వరి పంటలు నేలకొరిగాయి. శనివారం మండలంలోని బొల్లవరం, తమ్మడపల్లి, నందిపల్లి తదితర గ్రామాల్లోని నేలకొరిగిన వరి పంటలను మండల వ్యవసాయ అధికారి బి .నాగేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మరికొన్ని రోజులు పాటు వర్షాలతో పాటు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. రైతులు, పొలాల్లో ఉన్న నీరు బయటకు వెళ్లేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎంత పంట నష్టం జరిగిందనేది, పరిశీలించి, ఉన్నత అధికారులకు నివేదికలు పంపుతామన్నారు. అనంతరం రైతులకు సలహాలు, సూచనలు చేశారు. ఆయన వెంట గ్రామ వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, వీఆర్వో మాధవరావు, తలారి ఖాజా హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.



## మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**టీ మీడియా, అక్టోబర్ 19,జన్నారం:**


మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం అన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం సరఫరా చేసిన బతుకమ్మ చీరలను గ్రామంలోని మహిళలకు ఆయన పంపిణీ చేశారు. మహిళల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. వాటిని ప్రజలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**టీ మీడియా, అక్టోబర్ 19,ఏర్గట్ల:**

ఏర్గట్ల మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ లో రైతు భరోసా ఇవ్వడం కుదరదని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ ప్రకటించడంతో, బీఆర్ఎస్ పార్టీ తరపున తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశామని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఇవ్వాలని లేకుంటే ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షులు జైనోద్దీన్, యూత్ విభాగం అధ్యక్షులు మారు నరేష్,గ్రామశాఖ అధ్యక్షులు దేవుడు నర్సయ్య,నాయకులు పౌలింగ్,అట్ల పోచయ్య,గన్నారం రాజేశ్వర్,రేండ్ల చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు కార్మికులకు 5 వేల వెంటనే చెల్లించాలి

- మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్

**టి మీడియా, అక్టోబర్ 19,రామగిరి:**

సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు దసరా అడ్వాన్స్ బోనస్ కింద 5 వేల రూపాయలు ఇస్తున్నామని, కాంగ్రెస్ ఆడిన నాటకమని జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రామగిరి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు దసరా అడ్వాన్స్ కోసం 5 వేల రూపాయలు ప్రకటించి కాంగ్రెస్ పార్టీ కార్మికులను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు కాంట్రాక్ట్ కార్మికులకు 5 వేల రూపాయలు రాలేదని అదేవిధంగా ప్రైవేటు కంపెనీలో పని చేస్తే కాంట్రాక్టు కార్మికులు ఏ కంపెనీలో పనిచేసిన నెలకు ఒక రోజు అదనపు వేతనం ఇస్తారని, ఇక్కడి నుండి తరలి వెళ్లిన ఎన్సిసి కంపెనీ 36 రోజుల వేతనం కార్మికులకు ఇవ్వకుండానే ఎగ్గొట్టి తరలి వెళ్లిందని, సింగరేణిలో ఉన్నటువంటి ప్రైవేట్ కంపెనీలన్నీ సుశి, ఎన్సిసి, మహాలక్ష్మి, దుర్గ ఈ కంపెనీలన్నీ కాంగ్రెస్ పార్టీకి చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డికి చెందినవేనని 700 మంది కార్మికులకు రావలసిన డబ్బులు ఇవ్వాలని ఆయన అన్నారు. లేకుంటే వేదిక ఏదైనా సరే కార్మికులకు పక్షాన పోరాడవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ మాజీ రైతుబంధు సమితి సభ్యులు మేదరవేణి కుమార్ యాదవ్, బిఆర్ ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, కాపురవేన భాస్కర్, బుర్ర శంకర్, గాజుల ప్రసాద్, దేవ శ్రీనివాస్, రోడ్డ శ్రీనివాస్, సైండ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కవితా సంపుటిని ఆవిష్కరించిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**టీ మీడియా, అక్టోబరు 19, వనపర్తి బ్యూరో :**

సుప్రసిద్ధ కవి, కాళోజీ పురస్కార గ్రహీత కోట్ల వెంకటేశ్వర రెడ్డి కవితాను వర్తనం చేసిన మనసులోని కవితనై కవితా సంపుటిని ఆవిష్కరిస్తూ వ్యవసాయ శాఖ మాజీ మంత్రి కవిగా కోట్ల ప్రయోగశీలి అని అభినందించారు. పాత్రికేయులు ఆనందాచారి రాసిన సంపాదకీయాలను కవితను వర్తనం చేయడం కొత్త తరానికి ఎంతో స్ఫూర్తివంతమని పేర్కొన్నారు.శనివారం మంచిరేవుల క్రాస్ రోడ్స్ లోని డ్యావిల్లె క్లబ్ హౌస్ లో జరిగిన పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా, ఆవిష్కర్తగా వచ్చిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోట్ల వెంకటేశ్వర రెడ్డి కవిత్వాన్ని విశ్లేషిస్తూ నిత్య కవితా చైతన్య శీలి అని పేర్కొన్నారు.ఈ సభకు అధ్యక్షత వహించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ రఘు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా అల ఓకగా వర్తమాన సమాజం మీద ఎంతో చిత్తశుద్ధితో కవిత్వాన్ని రాస్తున్న కవులలో కోట్ల ఒకరు అన్నారు. ఈ కావ్యాన్ని తనకు అంకితం చేసినందుకు ధన్యవాదాలు చెబుతూ సుప్రసిద్ధ పాత్రికేయులు కటకోజ్వల ఆనందాచారి తన సంపాదకీయాన్ని కవితాను వర్తనం చేయడం తెలుగు సాహిత్యంలో ఒక ప్రయోగం అన్నారు. మిత్రునిగా ఈ కవితా సంపుటి తనకు అంకితం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కవితా సంపుటిని అనంతోజు మోహనకృష్ణ సమీక్షిస్తూ కోట్ల వెంకటేశ్వర రెడ్డి కవితా రచనలో కొత్త తరానికి మార్గదర్శకత్వం వహిస్తున్నాడు అన్నారు. ఈ సభలో ఆత్మీయ అతిథులుగా కాసుల ప్రతాపరెడ్డి ముదిరాజు ప్రవీణ్ ఎంవి రాఘవరెడ్డి అరిగె రాజు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, బాల్యవివాహాలపై అవగాహన

**టీ మీడియా, అక్టోబర్ 19, నర్వటీ**

నర్వ మండల పరిధిలోని పాతేర్చెడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై స్థానిక ఎస్సై కురుమయ్య విద్యార్థులకు అవగాహనసదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ.. సైబర్ నేరగాల పట్ల నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఏలాంటి ఇబ్బంది ఎదురైనా 100కు ఫోన్ చేయాలన్నారు.సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1 9 3 0 కు కాల్ చేసి వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండకుండా బాల్య వివాహాలు జరిపిన,నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తప్పిదాలు జరగవని పేర్కొన్నారు.మరియు ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది. కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని లేదా 100 ని సంప్రదించాలని. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఉద్యోగులు సక్రమంగా సేవలు అందించాలి

- వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్

**టీ మీడియా, అక్టోబర్ 19,ముధోల్:**

ఆర్జీయూకేటీ బాసర ఉద్యోగులు సక్రమంగా సేవలు అందించాలని అన్నారు. పరిపాలన భవనములో గల కాన్ఫరెన్స్ హాల్ నందు వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ అధ్యక్షత న సమన్వయ సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో భాగంగా అడ్మినిస్ట్రేటివ్ సెక్షన్ అధికారులు, 13 విభాగాల అధిపతులతో సుదీర్ఘ సమాలోచనలు చేశారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ సాగి స్వాగత ఉపన్యాసం చేశారు. అనంతరం వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడారు. ప్రతి విభాగపు అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. అకడమిక్ సెక్షన్, ఎగ్జామినేషన్ సెక్షన్, వాటర్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, ప్రొక్యూర్మెంట్, నెట్వర్కింగ్ అండ్ సాఫ్ట్వేర్ సెక్షన్ ల అధికారులు తమ నివేదికలను అందించారు. నివేదికల ఆధారంగా విశ్వవిద్యాలయ పరిధిలో చేపట్టవలసిన పనులు, తీసుకోవలసిన చర్యలను త్వరితగతిన పూర్తిచేయాలని వీసీ ఆదేశించారు. స్టూడెంట్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పై విస్తృతంగా చర్చించారు. అలాగే విశ్వవిద్యాలయ అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. సాంకేతిక పోటీ ప్రపంచంలో సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు విద్యార్థులను సిద్ధం చేయాలని అధ్యాపకులను సూచించారు. ప్రతి అధ్యాపకుడు ఒక అంబాసిడర్ గా తమ విధులను నిర్వహించి విశ్వవిద్యాలయ ఖ్యాతిని పెంపొందించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. సెల్ఫ్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అనే నినాదాన్ని విద్యార్థులలో తీసుకెళ్లాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని సూచించారు. ఆన్లైన్ కౌన్సిలింగ్ సర్వేను నిర్వహించేందుకు తగిన సాఫ్ట్వేర్ ను రూపొందించాలని కౌన్సిలింగ్ సెల్ ను ఆదేశించారు. క్యాంపస్ హెల్త్ సెంటర్ సమగ్ర నివేదిక ఆధారంగా తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రస్తావించారు. అనంతరం నాన్ టీచింగ్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. విశ్వవిద్యాలయ పురోభివృద్ధికి నాన్ టీచింగ్ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్స్, వివిధ విభాగాల అధిపతులు, పి ఆర్ ఓ, టీచింగ్ ,నాన్ టీచింగ్ ఉద్యోగులు, తదితరులు, పాల్గొన్నారు.



## శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా ,అక్టోబర్19 ,దేవరకద్ర :**

దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర పట్టణ అధ్యక్షులుగా ఫారూఖ్ ఉపాధ్యక్షులుగా కురువ జహహర్ , జగన్మోహన్ రెడ్డి,జనరల్ సెక్రెటరీగా మున్నూరు బాలరాజు సెక్రెటరీలు బంగి రాజు, ఆంజనేయులు ముదిరాజ్.కోశాధికారిగా శ్రీనివాసులు శ్రీ.శ్రీ.శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థాన చైర్మన్ నరసింహారెడ్డి కార్యవర్గ సభ్యులు రాఘవేంద్ర , వెంకటయ్య %జీ%. లక్ష్మమ్మ , ఉషానయ్య , నాగరాజ్ ను నియమిస్తూ నియామక పత్రాలను అందజేసి, వారికి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిఈ కార్యక్రమంలో దేవరకద్ర పట్టణ, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు కొండా శీను గోవర్ధన్ రెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి అంజన్ కుమార్ హనుమంత్ రెడ్డి వర్మ రాంపండు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పీఏసీఎస్ సెంటర్లలో వడ్లు విక్రయించండి

- మద్దతు ధర పొందండి
- చైర్మన్ ఎస్.కైలాష్

**టీ మీడియా, అక్టోబర్ 19,దుబ్బాక:**

పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి..ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్ రైతులకు విజ్ఞప్తి చేశారు. శనివారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట,మల్లాయపల్లి వార్డుల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను 10 వ,11వ వార్డుల కౌన్సిలర్లు కూరపాటి బంగారయ్య, నందాల శ్రీజ శ్రీకాంత్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్,డైరెక్టర్లు,సీఈఓ ఎం.మోహన్,కరుణాకర్,ఏఈఓ కవిత,పలువురు కాంగ్రెస్,బీఆర్ఎస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**టీ మీడియా ,అక్టోబర్ 19,ఎండపల్లి :**

మండల కేంద్రానికిచెందిన దేవి నాగేందర్, ఇటీవల అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందగా తన కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. నాగేందర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ కార్యక్రమంలొ మండల అధ్యక్షులు సింహ చలం జగన్,గాధం భాస్కర్, ఎలేటి క్రిష్ణ రెడ్డి,జగన్ మెహన్ రెడ్డి,మైలారం సతీష్,పడిదం వెంకటేష్,గౌరీ చిరంజీవి,ఎలేటి చంద్రరెడ్డి, మెరుగు జానీ,బైకని రవి,జగతి, కె శ్రీనివాస్ ఆల్క లచ్చయ్య, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నిత్యానందరావు నియామకం పట్ల హర్షం

**టీ మీడియా, అక్టోబరు 19, వనపర్తి బ్యూరో :**

ఆచార్య వెలుదండ నిత్యానంద రావు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా ఎన్నిక కావడం పట్ల వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ అధ్యాపకుడిగా ఆచార్యుడిగా దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ఆయన ఉస్మానియా యూనివర్సిటీలో సేవలందించారని అన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం అధిపతిగా,బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడమే గాక ఎంతో మంది పి.హెచ్ డి ,ఎం.ఫిల్ విద్యార్థులకు పర్యవేక్షకుడిగా వ్యవహరించారని తెలిపారు.ఆయన నియామకం పట్ల సాహితీవేత్తలు జనజ్వాల,కందూరు నారాయణ రెడ్డి, బైరోజు చంద్ర శేఖర్, డా.తూర్పింటి నరేష్ కుమార్,డా. బి.శ్యాం సుందర్,డా.భానుప్రకాశ్,బండారు శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్ శాఖ ఫైనాన్స్ మెంబర్ పూజలు

**టీ మీడియా, అక్టోబర్ 19, మహానంది:**


మహానంది పుణ్యక్షేత్రంలో ఏ పి ఈ ఆర్ సి ఫైనాన్స్ మెంబర్ వెంకట రామా రెడ్డి కుటుంబ సమేతంగా శనివారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం అధికారులు శేష వస్త్రాలతో సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట నంద్యాల రూరల్ ఏ డి. సుబ్రహ్మణ్యం, మహానంది విద్యుత్ శాఖ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## స్టేట్ లెవెల్ కరాటే పోటీలకు రిసోర్స్ హై స్కూల్ విద్యార్థి

**టీ మీడియా, అక్టోబర్ 19, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రిసోర్స్ హై స్కూల్ విద్యార్థి 7వ తరగతి చదువుతున్న టి.ఆదిత్య శనివారం నస్పూర్ లో జరిగిన 68వ జోనల్ లెవెల్ కరాటే పోటీకి సెలెక్ట్ అయ్యాడని హెచ్ఎం తెలిపారు.అలాగే నవంబర్ 2 నుండి 4 వరకు రంగారెడ్డి జిల్లాలో స్టేట్ లెవెల్ లో జరిగే కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల యాజమాన్యం అభినందించడం జరిగింది.





## దినకరన్ ను కలిసిన బిజెపి నాయకులు

**టీ మీడియా, అక్టోబర్ 19 ,పెద్ద దోర్నాల :**

ఏపీ సచివాలయంలో రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా లంక దినకరన్ని ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ ఎనుముల నాగేశ్వరావు .జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రు పిచ్చయ్య .జిల్లా వైస్ ప్రెసిడెంట్ గంధి సత్యనారాయణ బీజేవైఎంఐటి సెల్ రాష్ట్ర కన్వీనర్ జీవి రెడ్డి ఎర్రగొండపాలెం మండల అధ్యక్షుడు మాదాల సూర్యనారాయణ .పెద్దారవీడు మండల అధ్యక్షుడు బి. కోటిరెడ్డి .దోర్నాల మండల అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కేంద్ర రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి పథకాలను పేదలకు రైతాంగానికి అందేలా కృషి చేయాలని ఆయన వారికి సూచించారు.